

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 06 సెప్టెంబర్ 2024 పేజీలు : 04


# దులీప్ ట్రోఫీ తొలి రోజు బౌలర్లదే హవా..!

- ఆశించని స్థాయిలో సత్తా చాటని స్టార్ ఆటగాళ్లు - రెండంకెల స్కోర్ దాటని శ్రేయస్, పడిక్కల్, రుతురాజ్
- ఇండియా-డీ టీం స్కోర్ 164 ఆలౌట్ - అక్షర్ పటేల్ మెరుపు ఇన్నింగ్స్
- ఆరు సిక్సులు, ఆరు బౌండరీలో 86 పరుగులు చేసిన అక్షర్ - ఆటముగిసే సమయానికి ఇండియా-సీ టీమ్ స్కోర్ 91/4



దిలీప్ ట్రోఫీ మ్యాచ్‌ని వీక్షిస్తున్న మాంచోఫెర్రర్, అన్నే ఫెర్రర్, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న తదితరులు



ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్‌తో ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ ప్రతినిధులు, అధికారులు పాత్రికేయులు

ఏసిఏ త్రీమెన్ కమిటీ సభ్యులు మ్యాంచోఫెర్రర్, ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నేఫెర్రర్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న తదితరులు పర్యవేక్షించారు.

అనంతపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో

దులీప్‌ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లోని తొలి మ్యాచ్‌లో తొలి రోజు బౌలర్లదే హవా నడిచింది. కొందరు స్టార్ ఆటగాళ్లు రెండంకెల స్కోర్ దాటలేకపోయారు. భారత జట్టు క్రీడాకారుడు అక్షర్ పటేల్ బ్యాటింగ్, బౌలింగ్‌లో ఆల్ రౌండ్ ప్రతిభ చూపాడు. 86 పరుగులు చేయడమే కాకుండా 2 వికెట్లను తీసుకున్నారు. అనంతపురంలోని ఆర్డిటి స్పోర్ట్స్ సెంటర్ ప్రధాన మైదనాంలో గురువారం దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఇండియా డి, ఇండియా సి జట్ల మధ్య నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్ ప్రారంభమైంది. ఆర్డిటి స్పోర్ట్స్ సెంటర్ మైదానం మొదట్లో బౌలర్లకు అనుకూలిస్తుందని తెలుసుకున్న ఇండియా సీ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ టాస్ బౌలింగ్ ఎంచుకున్నాడు.



దిలీప్ ట్రోఫీ మ్యాచ్‌లో రెచ్చి పోయిన అజయ్ పటేల్

**ఇండియా డి 164 ఆలౌట్ :**

ఇండియా సి బౌలర్ల ధాటికి ఇండియా డీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 48.3 ఓవర్లలో 164 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఇండియా సి జట్టు బౌలర్లు విజయ్‌కుమార్ వైశాక్3, అన్షుల్ కాంబోజ్2, హిమాన్షు చౌహాన్2, మనవ్ సుతార్, హ్రితిక్ షోకీన్ చెరో వికెట్ తీసుకున్నారు. ఇండియా డి జట్టులో శ్రేయస్ అయ్యర్ 16 బంతుల్లో ఒక బౌండరీ సాధించి కేవలం 9 పరుగులు మాత్రమే వైఖాక్ భౌలింగ్‌లో వికెట్ క ఈపర్ అభిషేక్‌కు క్యాచ్ ఇచ్చి వెనుతిరిగాడు. దేవదత్ పడిక్కల్ 0, రికీబుయీ 13 పరుగులు మాత్రమే చేశారు. 7వ నెంబర్ ఆటగాడిగా బరిలో దిగిన అక్షర్ పటేల్ మొదట్లో నెమ్మదిగా ఆడుతూ.. ఆ తర్వాత మెరుగు ఇన్నింగ్స్ ఆడాడు. అవకాశం దొరికినప్పుడల్లా బంతిని భౌండరీ, సిక్సర్‌గా మలిచాడు. లాంగ్ ఆఫ్ మీదుగా కొట్టిన ఓ సిక్సర్ స్టేడియం బయట పడింది. 118 బంతులు ఎదుర్కొని 6 ఫోర్లు, 6 సిక్సర్ల సహాయంతో 86 పరుగులు చేసిన అక్షర్, షోకీన్ భౌలింగ్‌లో అవుటయ్యాడు. అతనికి తోడుగా అర్షదీప్ సింగ్ 13 పరుగులు చేశాడు. అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్ 9వ వికెట్‌కు 84 పరుగులు భాగస్వామ్యాన్ని నెలకొల్పడం విశేషం.



సందడి సందడిగా అనంతపురం ఆర్‌డిటి స్టేడియం

**ఎదురీదుతున్న ఇండియా సి:**

ఇండియా సి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఎదురీదుతోంది. ఆటముగిసే సమయానికి తమ తొలి ఇన్నింగ్స్ 33 ఓవర్లలో 4 వికెట్లు 91 పరుగులు చేసింది. స్టార్ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్ 19 బంతులు ఎదుర్కొని భౌండరీతో కేవలం 5 పరుగులు చేశారు. ఐపిఎల్ స్టార్లు సాయిసుదర్శన్ 7, రజిత్ పటీదార్ 13, మరో బ్యాట్స్‌మెన్ ఆర్యన్ జుయల్ 12 పరుగులు చేసి ఔట్ అయ్యారు. కాగా బాబా ఇంద్రజిత్ 15, అభిషేక్ పోరెల్ 32 క్రీజ్‌లో ఉన్నారు. ఇండియా డీ బౌలర్లలో హర్షిత్ రాణా, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు.

**క్కిరిసిన ఆర్డిటి స్పోర్ట్స్ సెంటర్ :**

భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు దులీప్ ట్రోఫీలో పాల్గొంటున్నారని తెలుసుకున్న క్రికెట్ అభిమానులు భారీ సంఖ్యలో ఆర్డిటి స్పోర్ట్స్ సెంటర్‌కు తరలివచ్చారు. క్రికెట్ అభిమానులతో స్టేడియం కిక్కిరిసి పోయింది. మ్యాచ్ ఆద్యంతం ఈలలు, కేకలతో హోరెత్తింది.

## మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి దౌర్జన్యం చేసి

# అక్రమంగా 50 కోట్ల ఐరన్ ఓర్ తరలించారు

- క్రషర్స్ ఓనర్స్‌ను బెదిరించి 500 కోట్లను దోచుకున్నారు
- గతంలో తాము ఫిర్యాదు చేస్తే ఎవరు పట్టించుకోలేదు
- జిల్లా ఐరన్ ఓర్ అసోషియేషన్ ప్రతినిధులు ధ్వజం



విలేకరులతో మాట్లాడుతున్న స్పాంజ్ ఐరన్ ఓర్ అసోషియేషన్ ప్రతినిధులు

అనంతపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో

కర్ణాటక సరిహద్దుల్లో అనంతపురం జిల్లా రాయదుర్గం శాసనసభ నియోజకవర్గం డీ హీరేహాల్ మండలంలో ఐరన్ ఓర్ అక్రమ రవాణా, క్రహసర్స్ నిర్వహణపై ఆరోపణలు బలంగా ఉ న్నాయి. తాజాగా ఒకరినొకరు ఫిర్యాదులు చేసుకోవడంతో చర్చ నీయాంశంగా మారింది. గత ప్రభుత్వంలో కాపు రామ చంద్రారెడ్డి అండదండలతో కొందరు నేతలు ఐరన్ అక్రమంగా తరలించారని అప్పట్లో బలంగా ఆరోపణలు వచ్చాయి అప్పట్లో కాపు రామచంద్రారెడ్డిపై టిడిపి నేత కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో ఆరోపణ సంబంధించిన విషయం తెలిసిందే, ప్రస్తుతం టిడిపిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ ఐరన్ అక్రమ రవాణా విషయం చర్చకు దారితీసింది. ఇటీవల డి హీరేహాల్ మండలంలో ఉన్న ఐరన్ ఓర్ నిలువలను అక్రమంగా తరలిస్తున్నారని, కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి నష్టం వస్తుందని మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది. ఐరన్ ఓర్



కాపు రామచంద్రారెడ్డి (ఫైల్‌ఫోటో)

ఇలాగే అక్రమంగా తరలిస్తే పాలక ప్రభుత్వాలకు చెడ్డపేరు వస్తుందని, వెంటనే అరికట్టాలని తాజాగా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆయన మద్దతు దారులు చేసిన ఫిర్యాదులు చర్చనీయాంశమయ్యాయి. ప్రస్తుతం ఐరన్ అక్రమ రవాణా చేసేది ఏ పార్టీ వారు, వారు ఎవరన్నది తెలియాల్సి ఉంది. పలానా వారి పేర్లు ప్రస్తావించకుండా కాపు రామచంద్రారెడ్డి చేసిన ఆరోపణలపై అనంతపురం జిల్లా స్పాంజ్ ఐరన్ ఓర్ అసోషియేషన్ ప్రతినిధులు, పలువురు క్రషర్స్ యజమానులు అనంతపురంలో గురువారం హోటల్‌లో విలేకరుల సమావేశంలో తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాపు రామచంద్రారెడ్డి భారీ స్థాయిలో అవినీతికి పాల్పడ్డాడని, ప్రస్తుతం విచారణ చేస్తే అన్ని బహిర్గతం అవుతాయని కొత్త కథ అల్లుతున్నాడని వారి ఆరోపించారు. రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అధికారంలో ఉన్నప్పుడు తమపై దౌర్జన్యం చేసి సుమారు 50 కోట్ల రూపాయల విలువైన మెటీరియల్ తరలించారని అనంతపురం జిల్లా స్పాంజ్ ఐరన్ ఓర్ అసోషియేషన్ ప్రతినిధులు శ్రీమన్నారాయణ, వర ప్రసాద్, నమన్, సాయి బాలాజీ, మల్లికార్జున, విజయ్‌కుమార్ విమర్శించారు. అనంతపురంలో అసోషియేషన్ నేతలు, క్రషర్ యాజమానులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన ఆయన ఐదేళ్లుగా క్రషర్స్ ఓనర్లను, అన్ని రకాల వ్యాపారులను ఇబ్బందులు పెట్టి కాపు రామచంద్రారెడ్డి 200 కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. గతంలో తాము ఫిర్యాదులు చేస్తేఎ వరూ పట్టించుకోలేదని ప్రభుత్వం మారిన నేపథ్యంలో తాజాగా ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అక్రమాలకు పాల్పడిన కాపు రామచంద్రారెడ్డిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటి నుంచి ఆయన హయాంలో జరిగిన అక్రమాలన్నీ బయటికి చెబుతామని తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో తమకు జరిగిన అన్యాయంపై తాజాగా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# నారాలోకేష్ ఉపాధ్యాయుల పట్ల చూపిన గౌరవం ఆదర్శనీయం

- ఆయన గురువుల గౌరవాన్ని మరోమెట్టు ఎక్కించారు - గురుపూజోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఉపాధ్యాయులకు ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటాను.. - చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారు





ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యేలు, కలెక్టర్ తదితరులు , కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గురువుల పట్ల చూపిన గౌరవం ఆదర్శనీయమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆర్ట్స్ కళాశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన గురు పూజోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఎంపి అంబికా లక్ష్మినారాయణ,రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జడ్పి చైర్మన్ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురువులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో ఎంత మార్పు వచ్చిన సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా అదంతా ఉపాధ్యాయులు నేర్పిన పాటాల వలనే అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు లేనిదే ఈ సమాజం లేదన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా మనం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని ఆరోజు సర్వే పల్లి సూచించిన మార్గంలో నేటికీ మనం నడుస్తున్నామని అన్నారు. విద్యార్థులు గురువులను దైవంతో సమానంగా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. విశాఖలో నారా లోకేష్ పాల్గొన్న కార్యక్రమంలో పాఠశాల బయట ఆయన పాదరక్షలు విడిచి వెళ్లడం అలాగే ఉపాధ్యాయులు కూర్చున్న తర్వాతనే ఆయన కూర్చోవడం అందర్నీ ఎంతో ఆలోచింపజేసిందన్నారు. గురువుల స్థానాన్ని మరో మెట్టు ఎక్కించిందని అభిప్రాయ పడ్డారు. గతంలో ఉన్న ప్రజా వ్యతిరేక పాలన పోవడానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంలో కీలక పాత్ర పోషించింది ఉపాధ్యాయులేనని అన్నారు. వారికి ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, జడ్పి సీఈఓ ఓబులమ్మ, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, బలిజ సంఘం నాయకుడు తొండపునాటి రమేష్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిలో గురువు స్థానం విశిష్టమైనది

## - జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త ప్రతినిధి:

భారతీయ సంస్కృతిలో గురువు స్థానం ఎంతో విశిష్టమైనదని, గౌరవ ప్రదమైదని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి రూరల్ పరిధిలోని జగరాజుపల్లిలో ఉన్న మంగళకర కళాశాల నందు విద్యాశాఖ ఆధ్వర్యంలో దివంగత మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురుపూజోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, డిఇఓ మీనాక్షి, ఆర్‌డిఓ భాగ్యరేఖ, మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, డిప్యూటీ డిఇఓ రంగస్వామి, ఇతర శాఖల అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. చరిత్ర, ఇతిహాసాల్లోకూడా ప్రతి వ్యక్తిజీవితం వెనుక వారిని ప్రేరేపించిన గురువుల ప్రాధాన్యత ఉంటుందని, ఎవరైతే జీవనశైలిని నేర్పిస్తారో వారినే గురువుగా భావించడం జరుగుతుందన్నారు. విద్య, వైద్యం, రవాణ, సేవా రంగాలపైన ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నదన్నారు. అనంతరం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, సమాజంతో ఉపాధ్యాయ వృత్తికి ప్రత్యేక స్థానం కలదని, కొవ్వొత్తిలా తాను కరిగిపోతూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే గొప్పనాయకుల్లా ఉపాధ్యాయులు ప్రత్యేక పాత్రపోషిస్తున్నారన్నారు. సమాజంలో నాగరికతకు మూలకారణం ఉపాధ్యాయులేనని, తరాలు మారుతున్న కొద్ది విద్యార్థుల మానసిక స్థితిలో గణనీయమైన మార్పులు వస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు మానసిక ధృఢత్వాన్ని పెంపొందించుకుంటూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తిలో మంచీ ప్రావీణ్యత సంపాదించానని, జిల్లాలో ఏ మూల తిరిగినా నేను, నా శిష్యులు అధికంగా ఉపాధ్యాయ వృత్తిలోనే ఉన్నారన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. దివంగత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ అనంతపురం జిల్లాలో ఉపాధ్యాయుడిగా పని చేసి కీర్తి ప్రతిష్టలు తెచ్చుకున్నారని ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలు అందజేశారు.

# మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం పకడ్బంధీగా అమలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ , హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం పకడ్బంధీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాన్యువల్ స్కావెంజర్స్ వ్యవస్థ నిర్మూలనపై మున్సిపల్ కమీషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి, సంబంధిత అధికారులతో జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా విజిలెన్స్ కమిటీలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సభ్యులను పెట్టడమే సమస్యలను తెలియచేసేందుకు, సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలోని కార్పోరేషన్లు, మున్సిపాలిటీలు, పంచాయతీల్లో పారిశుధ్య సిబ్బంది కోసం ప్రత్యేక మెడికల్ క్యాంపులు పెట్టాలన్నారు. గతంలో వున్న మాన్యువల్ స్కావెంజర్స్ చేసే వారి డేటాను గుర్తించి వారికి ఎలాంటి పరిహారం ఇవ్వాలో పరిశీలించాలన్నారు. వారిని అన్ని రకాల పరిహారం ఖచ్చితంగా ఇవ్వాలన్నారు. మాన్యువల్ స్కావెంజర్స్ చట్టం-2013 గురించి పంచాయతీ సెక్రటరీలకు శిక్షణ ఇవ్వాలన్నారు. విజిలెన్స్ కమిటీ సభ్యులు అధికారులకు సహకారం అందించాలన్నారు. శానిటేషన్ సిబ్బందికి పెండింగ్ వున్న వేతనాలు వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సఫాయి కర్మచారులకు అవసరమైన సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి మాస్క్, గ్లౌజులు, షూలు, అయిల్, సోప్, హెల్మెట్, సేఫ్టీ ప్యాక్, ఫస్ట్ ఎయిడ్‌బాక్స్ తదితర రకాల భద్రతా పరికరాలు కల్పించాలన్నారు. మాన్యువల్ స్కావెంజర్స్ కుటుంబాల సభ్యులకు వివిధ పథకాల కింద అర్హత కలిగిన వారికి రుణాలు ఇచ్చేందుకు మానవతాదృక్పథంతో ఆలోచించాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో ఎక్కడ మాన్యువల్ స్కావెంజర్స్ లేరని చెప్పడం జరిగిందని, జిల్లాలో ఎవరైనా వుంటే విచారణ చేసి రిపోర్టు ఇవ్వాలన్నారు. జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పెన్నఓబులేసు, రియాజ్‌బాష, పద్మావతి మాట్లాడుతూ చట్టం ప్రకారం మరుగుదొడ్లు శుభ్రం చేయడమే కాకుండా ఇంటి, మురుగు కాలువలు, రైల్వే ట్రాక్‌లు శుభ్రం చేస్తున్న వారు కూడా మాన్యువల్ స్యావెంజర్స్ అని చెప్పారని, వారిని కూడా గుర్తించాలని పూర్తిగా నయంకాని జబ్బులకు గురై కొంత మంది చనిపోయారని, వారికి పునరావాసం ఇవ్వాలన్నారు. పలు మున్సిపాలిటీల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించలేదని తెలిపారు. రాయదుర్గం మున్సిపాలిటీలో సఫాయి కర్మచారులకు బట్టలు, పరికరాలు లేవని ఇబ్బందులు వున్నాయని వాటిని పరిష్కరించాలని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు చనిపోతే కుటుంబసభ్యులకు ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు. ఈ సమావేశంలో బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, ఆర్డీఓలు శ్రీనివాసులురెడ్డి, రాణిసుస్మిత, జెడ్‌పి సిఇఓ ఓబులమ్మ, డిపిఓ ప్రభాకర్‌రావు, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజినేయులు, ఎల్‌డిఎం నరసింగరావు, సిపిఓ అశోక్‌కుమార్, అడిషనల్ మున్సిపల్ కమీషనర్ శ్రీహరి, జిల్లా సమైక్య ప్రెసిడెంట్ షేకుంబి, బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రమణ్యం, మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




02ATP27_02ATP27.qxd 05-09-2024 PM 10:55 Page 1



## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఉపాధ్యాయులు...

**డి.హీరేహాళ్, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:**
మండలంలోని సిద్దాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టిరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీశంకర్ మాట్లాడుతూ గురువు అనగా అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే దీపాన్ని వెలిగించే మహోన్నత వ్యక్తి అన్నారు. గురుబ్రహ్మ,గురువిష్ణు, గురుదేవోమహేశ్వర, గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురువేనమ:ఏ విద్యార్థి అయితే గురువులమన్ననలు పొందుతాడో ఆ విద్యార్థి అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తాడని, గురువు ఆశీస్సులు పొందిన విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తెలిపారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ వారివారి విద్యార్థి దశలలో వారి గురువుల్ని వారి బోధనని పునస్మర చేసుకుని గురువులు గొప్ప తనం గురించి వారి సన్మార్గంలో నడిస్తే ఎలాంటి ఫలితాలు సాధించవచ్చు తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలలో పదవతరగతి విద్యార్థులైన స్వాతి, సింధు, కొట్రేష్‌నాయక్, యువరాజ్‌నాయక్, తొమ్మిదో తరగతి విద్యార్థులు బి.నాగ్యలక్ష్మి, బి.హేమావతి బాల్యంలో వాళ్ళ గురువుల్ని ప్రస్తుత విద్య బోధన చేస్తున్న గురువుల యొక్క గొప్పతనాన్ని గుర్తించి మాట్లాడారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తామని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు యొక్క గౌరవం కాపాడుతామని విద్యార్థులు ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కాంతరాజు, ఉపాధ్యాయులు రామాంజినేయులు, గిరిజాపతి, హనుమంతరాయప్ప, పిఈటి హనుమంతరాయుడు, ఉపాధ్యాయుని విశాలాక్షి, రాధాకుమారి, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అవగాహనతో డెంగ్యూ నియంత్రణ చేయవచ్చు

-మలేరియా సబ్‌యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్...



అవగాహన కల్పిస్తున్న వైద్య బృందం...

**డి.హీరేహాళ్, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:**
సరి అయిన అవగాహనతోనే డెంగ్యూ నియంత్రణ చేయవచ్చనని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు. డి.హీరేహాళ్ మండలంలోని గొడిశెలపల్లి, కూడ్లూరు గ్రామాలల్లో దోమల నియంత్రణ పై అవగాహన, దోమల నివారణ పిచికారి మందును కాల్వలో పిచికారి చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం సోకిన ఏడిస్ దోమ నిల్వ ఉన్న నీటిలో పెట్టిన గుడ్లు అన్ని రోగకారక గ్రుడ్లగానే పరిగణింపబడుతాయన్నారు. నిల్వ ఉన్న నీటిలో ఉన్న దోమగుడ్లను పూర్తిగా తొలగించుకోవాలని, నీరు నిల్వ ఉన్న ఇంటిలోని ప్రాంతలన్ని వారినికి ఒకసారి శుభ్రపరిచి, ఆపాత్రను గుడ్డతో బాగాతుడిచి ఒకగంట ఆరుబయటు కున్నప్పుడే దోమల వృద్ధినీ నివారించవచ్చునని తెలిపారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వీధులలో నీటి నిల్వలను నివారించాలని, వాడిపడేసిన కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, కూలర్లు, పాత రుబ్బు రోళ్ళు, సీసాలు, గ్లాసులు, పేపర్ కప్పులు, కుండ పెంకులు తదితర వాటిని బహిరంగ ప్రదేశాలల్లో వేయకుండా చేయడం వల్ల దోమలు పెరగకుండా చూసుకోవచ్చన్నారు. నీరు నిల్వ ఉన్న పాత్రలు, తొట్టిలు, ట్యాంకులపై మూతలు ఉంచాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే ఆ శ్రద్ధ చేయకుండా సమీపన వైద్యశాలకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, ఎంఎల్‌హెచ్‌పిలు మారుతి, భువనేశ్వరీ, ఆశాలు పాల్గొన్నారు.

## ఎన్‌డిఎ కూటమి ప్రజా పాలన సాగిస్తుంది

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



రేషన్ షాపును ప్రారంభిస్తున్న దృశ్యం

ఎన్‌డిఎ కూటమి ప్రజా పాలన సాగిస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ వైపి.రమేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వృద్దులు, వికలాంగులు, వితంతువులు ఒకటవ తారీఖునే పింఛన్ పంపిణీ చేశారన్నారు. ఈ సందర్భంగా గురువారం షాప్‌పి షాపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అప్పటి ముఖ్యమంత్రి ముంపు ప్రాంతాలను హెలీ ప్యాడ్‌లో పర్యవేక్షిస్తే.. ప్రస్తుత ముఖ్యమంత్రి 76 సంవత్సరాలలో కూడా మూడు రోజులపాటు రాత్రింబవళ్లూ ముంపు ప్రాంతాలను పర్యటించి ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలో కూటమి అభ్యర్థి అయిన జనసేన పార్టీ అభ్యర్థి క్రమశిక్షణ ప్రధాన కార్యదర్శి రాజు,ఎర్రనేల కాలనీలోని 12వ రేషన్‌షాపు నూతన ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

## నీటి మడుగులోపడి 8వ తరగతి విద్యార్థి మృతి



మృతిచెందిన మణికంఠ

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 05 ప్రభాతవార్త,**
మండలంలోని రాయలప్పదొడ్డి జడ్‌పి హెచ్‌పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మణికంఠ (13) గురువారం ప్రమాదవశాత్తు నీటి మడుగులోపడి మృతిచెందాడు.యస్ఐ పరశురాముడు వివరాలమేరకు మణికంఠ పాఠశాల పక్కనేవున్న వ్యవసాయక్షేత్రంలోని నీటి మడుగు దగ్గరకు వెళ్ళిన మణికంఠ ప్రమాదవశాత్తు కాలుజారి నిటిమడుగులో పడిమరణించినట్టు తెలిపారు.తల్లిదండ్రుల పిర్యాదుమేరకు కేసునమోదు చేసినట్టు తెలిపారు.

## విందు కార్యక్రమంలో పాల్గొన్న ధర్మతేజ



సన్మానిస్తున్న తెదేపానాయకులు

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 05 ప్రభాతవార్త,**
మండల కేంద్రంలోని జడ్‌పిటీసి ప్రభావతమ్మ వ్యవసాయక్షేత్రంలో బ్రహ్మసముద్రం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన విందుకార్యక్రమానికి హాజరైన కళ్యాణదుర్గం ఎంయల్ఏ అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు ధర్మతేజ హాజరైయ్యారు. కార్యక్రమంకు హాజరైన ధర్మతేజకు నాయకులు పూలమాల సాలువాతో సత్కరించారు అనంతరం విందులో పాల్గోని కార్యకర్తలతోపాటు విందుచేసిన అనంతరం కార్యకర్తల సమస్యలపై సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీరాములు,రామ్మోహన్‌నాయుడు,వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓగా ఏ.ఎల్.పద్మావతి...

**రాయదుర్గం, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:**



బాధ్యతలు చేపడుతున్న ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పద్మావతి

రాయదుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓగా ఏ.ఎల్.పద్మావతి గురువారం బాధ్యతలు చేపట్టారు. రాయదుర్గం సిడిపిఓగా ఉన్న ప్రభావతమ్మ పదవీవిరమణ పొందడంతో మడకశిర నియోజకవర్గం గుడిబండ ప్రాజెక్టులో సిడిపిఓగా విధులు నిర్వహిస్తున్న పద్మావతిని ఉన్నతాధికారులు ఇటీవల రాయదుర్గంకు బదిలీ చేశారు. దీంతో ఆమె గురువారం ఉదయం రాయదుర్గం పట్టణంలో ఐసిడిఎస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇదే ప్రాజెక్టులో 1983లో అంగన్వాడీ కార్యకర్తగా విధుల్లో చేరి 13సంవత్సరాల తర్వాత గ్రేడ్-2 సూపర్వైజర్‌గా పదోన్నతి పొందారు. జిల్లాలోని వివిధ ప్రాజెక్టులలో సూపర్వైజర్‌గా బాధ్యతలు నిర్వహించానన్నారు. 2023లో మరోసారి పదోన్నతి పొంది సిడిపిఓగా గుడిబండ ప్రాజెక్టులో బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త స్థాయి నుండి అంచెలంచులుగా పదోన్నతి పొంది ఇదే ప్రాజెక్టులో ప్రస్తుతం సిడిపిఓగా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. తన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని, విధినిర్వహణలో తనతో అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆశా వర్కర్ల వేతనాలు పెంచాలి... సిఐటియు

**గుమ్మఘట్ట, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:**



వినతిపత్రం అందిస్తున్న ఆశా వర్కర్లు...

రాష్ట్ర ప్రతినిధి వర్గంతో జరిపిన చర్చల్లో కుదిరిన ఒప్పందాలు, జీఓలు వెంటనే స్పందించి విడుదల చేయాలని ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి నాగమణితో పాటు మండలంలోని ఉన్న ఆశావర్కర్లు గురువారం గుమ్మఘట్ట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ బాలాజీ నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఆశావర్కరున్ల వేతనాలు పెంచాలని ఫిబ్రవరి 9వ తేదీన ప్రభుత్వం ఒప్పందం ప్రకారం వేతనాలు పెంచాలని, పనిభారంతో అల్లాడుతున్న ఆశా వర్కర్ల సమస్యలు ఫీల్డ్ వర్క్ సెంటర్ వర్క్ అదనపు పనులు పనిచేయని పోన్లతో ఇబ్బందులు ఎదురొనకంటున్నామని, గంట ఒక రోజు సెలవు కావాలన్న అధికారులు ధయా దాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వస్తుందని, కాబట్టి మా డిమాండ్లను ఒప్పందం జీఓ వెంటనే విడుదల చేయాలని, ఆరవై సంవత్సరాల నిండిన ఆశాల రిటైర్మెంట్‌ను జీఓలు విడుదయ్యే వరకు ఆపాలని, రికార్డులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి నాగమణి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఏఎంఎఫ్ తీరుపై ఏపిపిటిడి గేట్ మీటింగ్ ధర్నా

**రాయదుర్గం, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:**



ధర్నా నిర్వహిస్తున్న ఏపిపిటిడి నాయకులు

ఏఎంఎఫ్ తీరుపై ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాయదుర్గం డిపో కమిటి గురువారం ఉదయం వై.శ్రీరాములు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ మరియు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వలీ, బి.బాష తదితరులు మాట్లాడుతూ ఏడిసిలను సప్లింగ్ చేయాలని, ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులపై ఇచ్చిన పనిష్మెంట్లను రద్దు చేయాలన్నారు. ఒకే యూనియన్‌కు కొమ్ముకాస్తున్న డిఎం మరియు ఏఎంఎఫ్ తీరు మారాలని, ఇంక్రిమెంట్లను సకాలంలో కలపాలని, చైన్నే మరియు శ్రీశైలం రూట్లను సర్వేచేసి కిలోమీటర్లు పికెన్సప్ట్ చేయాలన్నారు. కేఎం పని పేరుతో డ్రైవర్లను ఇబ్బందులకు గురిచేయడం మానాలని, కొత్త చాటును వేయాలని, కేవలం ఒక ఎన్ఎంయు నాయకుల కోసమే సర్వీస్ లోని తిప్పడం మానాలన్నారు. మరిన్ని సమస్యల పై మేనేజ్మెంట్ తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రెటరీ అసిస్టెంట్ డిపో సెక్రటరీ రామలింగ, అరుణ్‌కుమార్, గ్యారేజ్ ఎం. ఆదినారాయణ, టిఎ త్రిఉమాపతి, ఏడిసి ఎల్లప్ప, శ్రీరాములు, రాధాకృష్ణ, సిద్ద, రతీఫ్‌రెడ్డి, సంజీవులు, బాస్కరప్ప, గంగాధర్, శ్రీకాంత్‌రెడ్డి అత్యధిక సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**శెట్టూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

మండలంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ ఖాన్‌కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి రామరాజు, అధికార ప్రతినిధి మద్దిపట్ల ప్రభాకర్ రెడ్డి, నగేష్ యాదవ్, ఊరాల కుమార్, సర్పంచు గురు ప్రసాద్, మాజీ మండల కన్వీనర్ చిత్తప్ప, మాజీ ఎంపిపి చంద్రశేఖర్ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతోవిలువైంది

- ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి

**ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి

ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల కన్నా ఎంతో విలువైందని, విద్యార్థులను చక్కటి మార్గదర్శకముతో నడిపించేది కేవలం ఒక్క ఉపాధ్యాయుడు అని ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆర్డిఓ కార్యాలయంలో ధర్మవరం మండలం మున్సిపల్ పరిధిలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు గురుపూజోత్సవం సందర్భంగా ఆర్డిఓ చేతులు మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బి.సంజీవయ్య, హెచ్ఎం మున్సిపల్ ఉత్తమ పాఠశాల శాంతి నగర్, ధర్మవరం మండల ఉత్తమ ఉపాధ్యాయులు, డి.నాగేంద్ర, రిటైర్డ్ టీచర్, మున్సిపల్ ఉన్నత పాఠశాల నెహ్రూ నగర్, గోపాల్, రిటైర్డ్ హెచ్ఎం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రావుల చెరువు, పి.సుశీల, టీచర్ బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ధర్మవరం, దేవమని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తిప్పేపల్లిలు కలరు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓతోపాటు ఎంఈఓలు గోపాల్‌నాయక్, రాజేశ్వరిదేవి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 10 నుండి హిందూపురంలో రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నీ

**హిందూపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**
హిందూపురంలో ఈ నెల 10 నుండి 13వతేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ అండర్-15 బాల, బాలికల ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించనున్నట్లు అనంతపురం జిల్లా బ్యాడ్మింటన్ సమాఖ్య అధ్యక్షులు బుగ్గయ్యచౌదరి, ఉపాధ్యక్షులు డిఆర్ వెంకటేష్, షఫీ, కార్యదర్శి జయకుమార్ గురువారం తెలిపారు. పట్టణంలోని దండురోడ్డులో వున్న శ్రీపద్మావతి రాందాస్ (ఎస్‌పిఆర్) బ్యాడ్మింటన్ అకాడమీ ఇండోర్ స్టేడియం, మంజు బ్యాడ్మింటన్ అకాడమీలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల క్రీడాకారులు హాజరవుతున్నట్లు తెలిపారు. స్థానిక ఎస్‌పిఆర్ స్టేడియంలో ప్రముఖల చేతుల మీదుగా ఈ టోర్నీ ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

## సువర్ణభారతిలో గురుపూజోత్సవ వేడుకలు

**హిందూపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



ప్రిన్సిపల్ నీలకంఠారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు స్థానిక సువర్ణభారతి కళాశాలలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ నీలకంఠారెడ్డి మాట్లాడుతూ ఒక ప్రాంతం కానీ, ఒక దేశం కానీ అభివృద్ధి చెందాలంటే గురువు మార్గదర్శనమే ముఖ్యమని పేర్కొన్నారు. ఏ రంగంలో వారైనా కీర్తి ప్రతిష్టలను ఆర్జించాలంటే గురువు బోధనలు దిశా నిర్దేశం ఎంతో కీలకమన్నారు. సమావేశంలో పలువురు అధ్యాపకులు ప్రసంగించి గురువు - శిష్యుల పాత్రను ఉదహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నీలకంఠారెడ్డిని అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

## మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ

-మెడికల్ క్యాంపుతో కార్మికులకు వైద్య పరీక్షలు

-టీచర్స్ డే సందర్భంగా ఎంఇఓల సేవా కార్యక్రమం

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



మున్సిపల్ కార్మికులకు దుస్తులు-పారిశుద్ద్య కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



పారిశుద్ద్య కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజున సేవా కార్యక్రమాన్ని నిర్వహించాలని నియోజకవర్గం లోని ఎంఇఓలు ఓబుళపతి, తిప్పేస్వామి, శ్రీధర్‌ల సంయుక్త అధ్వర్యంలో కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పారిశుద్ద్య కార్మికులకు దుస్తులు, శ్యానిటేషన్ వస్తువులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంఇఓ తిప్పేస్వామి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా జిల్లా డిప్యూటీ కమర్షియల్ అధికారి సుబ్బన్న పాల్గొని మాట్లాడుతూ పారిశుద్ద్య కార్మికులు చెత్త,మురికిని తొలగిస్తూ ప్రజల ఆరోగ్యాల కోసం తమ ఆరోగ్యాలను కూడా లెక్కచేయకుండా పనిచేస్తుంటా రని, అలాంటి వారికి పారిశుద్ద్య పనులు చేసే సమయంలో రక్షణగా ఉంటేందుకు కాళ్లకు గమ్ బూట్లు, హ్యాండ్ గ్లౌజులు,దస్తులు పంపిణీ చేయడంతో పాటు కార్మికుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలతో పాటు ఉచిత మందులు అందజేయడం హర్షనీయమన్నారు. పారిశుద్ద్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటే మరిన్ని సేవలను సమర్ధవంతంగా నిర్వహిస్తారన్నారు.ఈ సందర్భంగా 62 మంది కార్మికులకు దుస్తులు, రక్షణ వస్తువులు, మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేసారు. అనంతరం డాక్టర్లు రిహానా, హర్షద్‌లు కార్మికులకు రక్తపోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలతో పాటు మందులు అందజేసారు. ఈ కార్యక్రమంలో వార్డన్ నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిత్యావసర సరుకులు సక్రమంగా అందజేయాలి

-12వ వార్డులో జనసేన ఎఫ్‌పి షాపు ప్రారంభోత్సవం

**కళ్యాణదుర్గం,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



ప్రభుత్వ చౌకధాన్యపు డిపో ప్రారంబిస్తున్న దృశ్యం

పట్టణంలోని 12వ వార్డులో జనసేనకు కేటాయించిన ఎఫ్‌షి షాపును గురువారం ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వై.పి రమేష్; జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాల్యం రాజేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం జనసేనకు కూడా ఎఫ్‌పి షాపు కేటాయించడం హర్షనీయమని, ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా ప్రజలకు ప్రభుత్వం అందించే నిత్యావసర సబ్సిడీ సరుకులను నిజాయితీగా పంపిణీ చేసా_మన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి లక్ష్మీనరసయ్య,రేషన్ డీలరు అమృతగంగరాజు,రమేష్ శివ,మంజు, వీరమహిళలు కల్పన,మమత, జోత్స్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఐక్యతతో కులమతాలకు అతీతంగా పండుగలను జరుపుకోవాలి

**గుత్తి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**
నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ఐక్యతతో కులమతాలకు అతీతంగా పండుగలను జరుపుకోవాలని వక్తలు పేర్కొన్నారు. గౌతమపురి గుత్తి నగర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక స్పందన ఫంక్షన్‌హాల్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అర్బన్‌సిఐ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ ఓబులేసు, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ, వైకాపా కన్వీనర్ హుసేన్‌పీరా, ఇమాంహుసేన్, తదితరులు మాట్లాడుతూ వినాయకచవితి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వరాదన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టేవిధంగా డిజెలు ఏర్పాటు చేయకుండా ఉత్సవ మండపాల్లో కళాకారులతో ప్రదర్శనలు గావించాలన్నారు. నిర్దేశించిన ప్రాంతాల్లో మాత్రమే నిమజ్జనం చేయాలన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.



వక్తలు మాట్లాడుతున్న దృశ్యం

## కేటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురుపూజోత్సవం



సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:**
పట్టణ సమీపంలోని కేటియస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురుపూజోత్సవం కార్యక్రమాన్ని గురువారం పండుగలా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రఘురామమూర్తి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని గురుపూజోత్సవంగా జరుపుకుంటామని గురువు ఒక ఆదర్శవ్యక్తి, ఒక ప్రేరణ, శిష్యున్ని విలువలు కలిగిన వ్యక్తిగా మార్చడంలో ప్రధాన భూమికను పోషిస్తాడని, ఈ విషయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్‌ని గొప్ప గురువుగా బావించాలని ఆయన ఉపాధ్యాయ వృత్తి కలిగిన వారందరకీ ఆదర్శప్రాయులని ఆయన అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో కూడా పనిచేయడం మనకు గర్వకారణమని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున్ మాట్లాడుతూ అన్ని వృత్తులలో బోధనా వృత్తి చాలా ఆనందాన్ని కలిగిస్తుందని, అందుకే ఈ కళాశాలకు గురుపూజోత్సవానికి నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించినప్పుడు ఆనందంతో అంగీకరించి ఇక్కడికి వచ్చి గురువు యొక్క గొప్పతనాన్ని చెప్పుతున్నందుకు మరెంతో సంతోషిస్తున్నానని అన్నారు. నేను ఇక్కడ పనిచేస్తున్న రోజుల్లో గమనించిన విషయం సుదూర గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యర్థిని, విద్యార్థులు వచ్చి రాయదుర్గం పట్టణం నుంచి మూడు కీలోమీటర్లు నడుచుకుంటూ కళాశాలకు వచ్చేవారని అయితే ఎప్పుడు కూడా ఒక్క ఈవ్‌టీజింగ్ కేసు కూడా నమోదు కాలేదని, ఇది నిజంగా ఇక్కడి పిల్లల క్రమశిక్షణను తెలియజేస్తుందని తెలిపారు. అధ్యాపక బృందం విద్యార్థి జీవితంలో సమాజంలో గురువు యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మీనారాయణ, పరిషాబాలా నరసింహులు, గురుమూర్తి, బాబు, దేవదాసు, పాలరాజు, నాగమణి, లీలావతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి.నారాయణ, దొడ్డ నాగపన, కోదండ రాములు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సూపరింటెండెంట్ మృతి

**అమరాపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న అడిషనల్ జడ్జి

హిందూపురం అడిషనల్ జిల్లా జడ్జి కోర్టులో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మండలంలోని వలస గ్రామానికి చెందిన అన్నపూర్ణ అనారోగ్యంతో మృతి చెందినట్లు మృతురాలి కుటుంబసభ్యులు శివప్రసాద్, నరేష్, జోష్న, పరమేష్‌లు తెలిపారు. బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందడంతో ఆమె భౌతికకాయాన్ని స్వగ్రామమైన వలసకు తీసుకరావడంతో అడిషనల్ జిల్లా జడ్జి శైలజ, మడకశిర జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అశోక్‌కుమార్, తదితరులు పాల్గొని ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా కోర్టు సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

**బెలుగుప్ప, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



దుశ్శాలువాతో సన్మానిస్తున్న దృశ్యం

బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో సర్వే పల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్వేపల్లె రాధాకృష్ణ ఉపాధ్యాయులుగా ఉండి రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పదవులను సైతం చేపట్టారని అన్నారు. అందులో భాగంగా పాఠశాలకు చెందిన పూర్వపు విద్యార్థులు బాలాజీ, విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్.నాగరాజు, సన్నబసిలకు దుశ్శాలువాలు కప్పి, పూలమాలలు వేసి గురు పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ ముల ఆక్రమణ కథనం మేరకు చాకలిరేవు ప్రాంతాన్ని పరిశీలించిన తహాశీల్దార్

**కంబదూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



చాకలి రేవు సమీపంలో భూములను పరిశీలిస్తున్న తహాశీల్దారు బాలకిషన్

మండల కేంద్రంలోని మల్లేశ్వర ఆలయ సమీపంలో ఉన్న చాకలిరేవు వంకకు సంబంధించిన ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నట్లు సావాజిక మాధ్యమాల్లో వార్త ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. గురువారం మండల తహాశీల్దారు బాలకిషన్ రెవెన్యూ సిబ్బందితో కలిసి చాకలిరేవు వంకను, రాజస్థాన్, పంజాబ్ పేట్‌లు రైతుల వద్ద నుంచి కొనుగోఓలు చేసిన భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువు కట్ట కింద ఉన్న కాలువల జోలికి వెళ్లకుండా కొనుగోలు చేసిన భూముల్లోని పనులు చేపట్టాలని భూములను కొనగోలు చేసిన వారికి తహాశీల్దారు సూచించారు. ప్రధానంగా వర్షపు నీరు ప్రవహించే కాలువల దారి మళ్లిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీటితోపాటు వర్షానికి కల్వర్టును తహాశీల్దార్ పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మీడియాలో వచ్చిన కథనం మేరకే భూములను పరిశీలించామన్నారు. చాకలిరేవు సమీపంలోని 349, 350, 351, 475, 476 సర్వే నెంబర్ పరిధిలోని భూములలో పనులు చేపడుతున్న సంబంధిత భూ యాజమాన్యాలకు ఎలాంటి భూ ఆక్రమణలు జరగకుండా ముందస్తుగా నోటీసులు అందజేస్తామని వెల్లడించారు. సమస్యను ఇరిగేషన్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి చెరువు కింద కాలువలను పరిరక్షించే విధంగా చర్యలు తీసుకుంటామని తహాశీల్దారు బాలకిషన్ మీడియాకు తెలిపారు. తహాశీల్దార్ వెంట విఆర్ఓలు, సర్వేయర్లు తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న తహాశీల్దారు

03ATP05_03ATP05.qxd 05-09-2024 PM 11:34 Page 1



## ఎపి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో గురు పూజోత్సవం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

టీచర్స్ డే సందర్భంగా ఉపాధ్యాయ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కటిక జయరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి యస్సీ, ఎస్టీ ఉపధ్యాయులు, ఉద్యోగులు పాల్గొని ముందుగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, సర్వే పల్లి రాధాకృష్ణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘంచే ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన ఉపాధ్యాయులను శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఏపి ఎస్సీ, ఎస్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా రమేష్, ఉపాధ్యాయులు శాంతిముని, హృషికేష్, సునీల్, ఆడిటర్ ఆంజినేయులు, గంగాధర్, పవన్‌కుమార్, నాగరాజు, శ్రీనివాసులు, ఆదిశేషు, నారాయణ నాయక్, రమేష్ బాబు, అనితా, శశికళ, ఎర్రి, విజయలక్ష్మి, ఈశ్వరి, శాంతికుమారి, ఆదిశేషయ్య, కెజియ, ఓంకార్, బోజేనాయక్, రజనీ కాంత్, రామాంజినమ్మ, సరస్వతి, సుజాత, ప్రమీళ, సంగప్ప, నాగార్జున, సునీత, కవిత, రామకృష్ణ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ నేతలు

## వరి పంటలో సాగు మెలుకువలు

### - వరి గ్రామ విత్తనోత్పత్తి - జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమా మహేశ్వరమ్మ

శింగనమల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామ రైతు సేవా కేంద్రంలో గురువారం జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ శైలజా, ఏఓ శ్రీనివాస్, ఏఓ శంకర్‌లాల్ నాయక్, వరి పంటలో సాగు మెలుకువలు రైతు లకు తెలియజేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ ఖరీఫ్ సీజన్‌లో గ్రామం విత్తనోత్పత్తి పథకం కింద తరిమెల గ్రామంలో 75 క్వింటాళ్లు, కల్లుమడి గ్రామంలో 37.5 క్వింటాళ్లు, వరి బిపిటి-5 నుంచి 04 మూల విత్తనం రాయితీపై ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు విత్తన శుద్ధి, క్లోరిఫైరి పాసో చేసుకోవాలన్నారు. సుడి దోమకి యాసిపెట్ మందు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పాటిం చిన సాగు విధానాలపై అధికారలు చర్చించారు. ఈ మూల విత్తనం నుంచి వచ్చిన సర్టిఫైడ్ సీడ్‌ను తిరిగి ఏపి సీడ్స్ వారికి రైతులు అమ్మవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ఎన్. అన్వేష్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధి కారి అక్కమ్మ, ఎంపిఈఓ ఆదినారాయణ, కల్లుమడి విఏఏ నవీన్, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమా మహేశ్వరమ్మ


మాట్లాడుతున్న ఏడిఏ శైలజా

## మాంటిస్సోరి మట్టి గణపతే మహాగణపతి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

స్థానిక గుత్తిరోడ్, సంగమేష్‌నగర్‌లో మాంటిస్సోరి పాఠశాలల్లో ముందస్తు వినాయక చవితి వేడికలను ఘనంగా నిర్వహించారు. పండుగ వాతా వరణాన్ని తలపించేలా పాఠ శాలలను అలంకరించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాలల కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి మాట్లా డుతూ.. ప్రకృతి హితమే పండుగల పరమార్ధమని, సంప్రదాయాల పరిరక్షణతో పోటీ సామాజిక బాధ్యతను కూడా తీసుకునే చిరు ప్రయత్నంలో అందరూ మట్టి గణపతి విగ్రహాలనే పూజిం చాలని, రసాయనాలతో చేసిన విగ్రహాలను వాడవద్దని తెలియజేశారు. మేము సైతం ప్రకృతిని పరిరక్షించే దిశగా అడుగులు వేస్తామంటూ పాఠశాల విద్యార్థులు స్వహస్తాలతో మృణ్మయ గణపతి విగ్రహాల తయారు చేసి, పట్టణంలోని పలు ప్రాంతాల వారికి స్వయంగా పంపిణీ చేశారు. చిన్నారుల ప్రయత్నాన్ని, లక్ష్యాన్ని పలువురు స్థానికులు అభినందించారు. వేడుకలతో పాఠశాల కార్యదర్శి కె.మాధవి ప్రిన్సిపాల్స్ ఎ.రమాదేవి, కె.పద్మావతి, ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

## నియోజకవర్గ అభివృద్ధికి చేయూతనందించండి

### - మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రామతీర్థ

శింగనమల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

రిజర్వ్ నియోజకవర్గమైన శింగనమల నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందించాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రామతీర్థ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని డా.అ ంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నూతన అధ్యక్షునిగా నల్లప్పను ఎన్ను కున్నట్లు తెలిపారు. అనంతరం పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆర్థిక, విద్య, సామాజిక రంగాల్లో మాదిగలను మరింత బలోపేతం చేయా లని నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మించాలని, ప్రతి ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.నాగన్న, నల్లప్ప, గడుగు మనోహర్, ఆదెప్ప, నారాయణ, వెకంటస్వామి తదితరులు పాల్గొన్నారు.


నియామక పత్రం అందిస్తున్న దృశ్యం

## సినీ పరిశ్రమ వరద బాధితులకు అండగా నిలవడం సంతోషకరం - జనసేన మండల కన్వీనర్ తోట ఓబులేసు

శింగనమల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

వరద బాధితులకు సినీ పరిశ్రమకు అండగా ఉండటం సంతోషకరమని జనసేన పార్టీ మండల కన్వీనర్ తోట ఓబులేసు పేర్కొన్నారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ వరద బాధితుల సహాయ నిధికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 9 కోట్లు, వరదల వల్ల నష్టపోయిన 400 గ్రామ పంచా యితీలకు పంచాయితీకి లక్ష చొప్పున ప్రకటించడం సంతోషకరమని అంతేకాకుండా మెగా స్టార్ చిరంజీవి రామ్‌చరణ్, అక్కినేని నాగార్జున, ప్రభాస్, మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, సాయిధర మ్‌తేజ్, అల్లుర్జున్, విశ్వక్‌సేన్, సిద్దు, అనన్య, శ్రవంతి తదితరులు విరాళాలు ప్రకటించడం సంతోషకర మన్నారు.


తోట ఓబులేసు

## ఉత్తమ ఉపాధ్యాయునిగా వివేకానంద

శింగనమల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భ ంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన గురుపూజోత్సవం వేడుకల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సోదనపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ వివేకానందను జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, డిఇఓ వరలక్ష్మి, జడ్పి ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు అందుకున్న వివేకానందను ఎంఈఓ-1 నరసింహరాజు, ఎంఈఓ-2 శివ ప్రసాద్, మండల పరిధిలోని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.


ఉపాధ్యాయున్ని అభినందిస్తున్న ఎంఈఓ నరసింహరాజు

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

అనంతపురం ఎస్ఆర్ ప్రైమ్ స్కూ ల్‌లో ప్రిన్సిపాల్ ఓడ్డి రాజేష్ ఆధ్వర్య ంలో గురువారం పాఠశాలలో ఉపాధ్యా య దినోత్సవం ఘనంగా నిర్వహిం చా రు. ఈ సమావేశంకు ముఖ్య అతి థిగా జోనల్ ఇన్‌చార్జ్ శివకు మార్ విచ్చేసి అధ్యాపకుల యొక్క విశిష్టత, సేవా భా వము, సమాజమునకు వారి యొక్క ఆవశ్యకతను వివరించారు. తదుపరి ఉపాధ్యాయులకు సన్మానము, విద్యార్థి, విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాల తరువాత పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ ముగింపు సందేశముతో కార్యక్రమం ముగించారు.


ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

### ఎస్ఐ రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపిన దూదేకుల సంఘం నాయకులు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రాంబాబును దూదేకుల సంఘం నాయకులుఅల్లీఫీరా, డిలర్ కుల్లాయి


ఎస్ఐ రాంబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న దూదేకుల సంఘం నాయకులు

బాబు, అలీ, మసూద్, వన్నూర్ స్వామి, సాయిలు గురువారం ఎస్ఐ రాంబాబును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు నిరసన ధర్నా వాయిదా..

.అనంతపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో

అధిక ధరలను నిరసిస్తూ సిపిఐ చేపట్టిన సెప్టెంబర్ 6న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద తలపెట్టిన ధర్నాను వరద తీవ్రత కారణంగా వాయిదా వేయడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వరద బాధితులకు సహాయంగా నిలబడాలని సిపిఐ కేంద్ర కమిటీ పిలుపు నివ్వడంతో సెప్టెంబర్ 6 నుంచి సహాయ నిధి, నిత్యవసర వస్తువులు, దుస్తులు, వంట సామాగ్రి తదితర వస్తువులను సేకరించి, రాష్ట్ర కేంద్రానికి పంపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పార్టీ శ్రేణులను కోరారు.

## టి కేర్ పరిచయం చేసిన టొయోటా

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

అనంతపురంలో అసాధారణమైన అనుభవాలను అందించడం ద్వారా కష్టమర్ అంచనాలను అధిగమించాలనే దాని నిరంతర ప్రయత్నంలో భాగంగా, టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) ప్రస్తుతం తమ కష్టమర్లకు సంపూర్ణ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి ఉద్దేశించిన వినూత్న కార్యక్రమం టి కేర్‌ని పరిచయం చేసిందని సంస్థ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ తెలిపారు. టి కేర్ ఒకే బ్రాండ్ క్రింద, విలువ-ఆధారిత ప్రతిపాదనతో అనేక రకాల మద్దతులను అనుసంధానిస్తుంది. కష్టమర్లతో చేసే ప్రతి సంభాషణ విశ్వసనీయత, నాణ్యత అసాధారణమైన సంరక్షణ అనే టొయోటా యొక్కప్రధాన విలువలను ప్రతిబింబిస్తుందని నిర్ధారిస్తుంది. కస్టమర్-సెంట్రిక్ విధానం ద్వారా నడిచే, టి కేర్ కస్టమర్ ఆనందాన్ని మెరుగుపరచడానికి దీర్ఘకాలిక సంబంధాలను పెంపొందించడానికి క ంపెనీ యొక్క అంకిత భావాన్ని ప్రదర్శిస్తూ సమగ్రమైన సేవలను అందిస్తుందని సంస్థ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ అన్నారు.

## శ్రీ చైతన్య ఎటిపి-4లో గురుపూజోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

స్థానిక హౌసింగ్ బోర్డులోగల శ్రీచైతన్య బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథజగా విచ్చేసిన ఏజిఎం సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి, నేడు ఉపాధ్యాయులు లేకుంటే ఏ రంగం అభివృద్ధి చెందదని, గురువు అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి బ్రహ్మ విద్య అనే ప్రకాశాన్ని అందించేవాడు అని తెలిపారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అని తల్లిదండ్రులు పిల్లలను కనిపెంచడం వరకే బాధ్యత కానీ ఆ పిల్లలకు విద్యాబుద్దులను నేర్పి దేశానికి ఉపయోగపడే భావి భారత పౌరులుగా తీర్చి దిద్దగలిగేది సత్తా ఒక్క గురువుకి మాత్రమే ఉంటుందని ఆయన తెలిపారు.


గురుపూజోత్సవంలోని దృశ్యం

## తాగునీటి కార్మికుల సమ్మెకు ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ మద్దతు

### - ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్య వెంటనే పరిష్కరించాలని డిమాండ్

అనంతపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలోని వాటర్ సప్లయి కార్మికులకు బకాయి వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ చెల్లించాలని సెప్టెంబర్ 5వ తేది నుంచి చేపట్టిన నిరవదిక సమ్మెల్యేకు ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపిందని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్ తెలిపారు. జిల్లాలోని శ్రీ రామిరెడ్డి, శ్రీ సత్యసాయి వారట్ సప్లై స్కీముల ద్వారా వేలాది గ్రామాలకు గత 20 సంవత్సరాలుగా కాంటాక్ట్ కార్మికులు పని చేస్తున్నారని ఎ పి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు జిల్లాప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్ తెలిపారు. కార్మికులకు నెలనెల వేతనాలు ఇవ్వకపోవడం వల్ల బకాయిలు పేరుకుపోయి కార్మికుల కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోతున్నాయన్నారు. కావున వెంటనే వారికి ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

### ఎస్ఐ రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన కె.రాంబాబును విశ్వనాథ్ రాయల్, మాజీ జెడ్పీటిసి వేణుగో పాల్, మండల ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ పాముురాయి రఘు, నాయకులు హరి, కిరణ్, సుబ్బారావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు గురువారం ఎస్ఐ రాంబాబును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, పూజారప్ప, రామాంజినేయులు, వేణు తదితరులు పాల్గొన్నారు.


ఎస్ఐ రాంబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు

### ఎస్ఐ రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రాంబాబును జనసేన నాయకులు పరమేష్ నాయక్, నారాయణ స్వామి, నరేష్‌లు గురువారం ఎస్ఐ రాంబాబును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వ కంగా కలసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేసి శుభాకాం క్షలు తెలియజేశారు.


ఎస్ఐ రాంబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న జనసేన నాయకులు

## ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన మహోన్నతుడు సర్వేపల్లి

పామిడి, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త

ఉపాధ్యాయ వృత్తిపై తనకున్న అభిమానాన్ని చాటిచెప్పిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గురువుగా తన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తించి పలువురికి ఆదర్శంగా నిలిచాడని శ్రీ చైతన్య పాఠశాల సిఈఓ సంతోష్‌రెడ్డి కొనియాడారు. డాక్టర్ సర్వేపల్లి జయంతిని పురస్కరించుకొని సోమవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు తన జీవితంలో ఒక నిత్య విద్యార్థి అని నిత్యం వెలుగుతూ కరుగుతూ తాను మరొకరి భవితకు మార్గనిర్దేశకులుగా ముందుకెళ్తున్న ఉపాధ్యాయ జీవితమే అనిర్వచనీయమని తెలిపారు. సమాజాభివృద్ధిని ఆకాంక్షిస్తూ విద్యతోనే దేశాభి వృద్ధి సాధ్యం అవుతుందని దేశ ప్రగతిలో మేమేసైతం అంటూ ఉపాధ్యా యులు విద్యనందిస్తూ విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ఇస్తున్నారన్నారు. నైతిక విలువలను పరిరక్షించే బాధ్యత ఉపాధ్యాయులదేనని, ఉపాధ్యాయుడు ఉద్యోగి మాత్రమే కాదని సమాజ నిర్మాత అని మంచి ఉపాధ్యాయుడు ఒక సామాజిక వైద్యుడంటూ వారి సేవలు చిరస్థాయిగా మిగులుతాయని తెలియ జేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ అందించిన సేవలు మరువలేనివని ఉపా ద్యాయ దినోత్సవం విశిష్టతను వివరించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన సిఈఓ సంతోష్‌రెడ్డి వారి సమక్షంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి కేక్‌ను కట్ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రమణారెడ్డి, ఉపా ద్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొ న్నారు.


శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో సర్వేపల్లి జయంతి కేక్‌ను కట్ చేస్తున్న సిఈఓ సంతోష్‌రెడ్డి.

## శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

కఠిన శిలల లాంటి వారిని ఒరు ్తతో నేర్పతో మహోన్నతంగా తీర్చి దిద్దే శక్తి గురువుకు మాత్రమే ఉందని శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ సతీష్‌కుమార్ యాదవ్, కరస్పాండెంట్ కుర్లి రేవంత్ యాదవ్ తెలిపారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నర్సి ంగ్ కాలేజీ ప్రిన్సిపాల్ యామిని, ఫిజియోథెరపీ కాలేజీ ప్రిన్సిపాల్ డా. లక్ష్మినారాయణ అధ్యక్షతన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సతీష్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు మన జీవితంలో ఎంతో ముఖ్యమైన స్థానంలో ఉన్నారని, అందుకే గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో మహేశ్వర అని పెద్దలు అన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులను సత్కరించింది. ఈ వేడుకల్లో నర్సి ంగ్ కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నరస్సి ంగ్ అధ్యాపకులు, ట్యూటర్స్, కళాశాల సిబ్బంది, ఫిజియోథెరపీ, నర్సి ంగ్ విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.




డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## యల్లనూరులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

యల్లనూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పాతపేటలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం ఎంఇఒ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్ నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఇ ఒ మాట్లాడుతూ విద్యార్థుల్లో వున్నటువంటి అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి జ్ఞానమనే జ్యోతులను వెలిగించేవాడు ఉపాధ్యాయుడన్నారు. విద్యార్థులను క్రమశిక్షణతో నడిపిస్తూ మాతృభాష గొప్పత నాన్ని తెలుగుభాష మాతృత్వాన్ని వివరించే వారే ఉపాధ్యాయుడన్నారు. తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు గురువు అని అందుకే సమాజంలో అమ్మానాన్నల తరువాత స్థానం గురువుకు ఇచ్చారన్నారు. ఈ సమాజంలో ఎలా నడుచుకోవాలో నేర్పి విద్యా బుద్దులు నేర్పేవాడే ఉపాధ్యాయుడని తెలియచేశారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులు రామచంద్ర (నీర్జాంపల్లి), హేమసుందర్‌రెడ్డి (నీర్జాంపల్లి), బాలచంద్రారెడ్డి (కల్లూరు), వెంకట లక్ష్మమ్మ (యల్లనూరు), కోట స్కూల్ ఉమామహేశ్వరి (నీర్జాంపల్లి), వరిజ (కోడు మూర్తి)లను తహశీల్దార్, ఎంఇఒలు పూలమాలలు వేసి ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 పరమేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యా యులు గిరిధర్‌రెడ్డి, విశ్వనాథ్, రమణ, సూరి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఇఒ


ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న ఎంఇఒలు

## ఉపాధి పనులను పరిశీలించిన ఏపిడి

పుట్లూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

పుట్లూరు మండలం కందికాపుల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను తాడపత్రి ఏపిడి వెంకటరత్నం గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా దానిమ్మ మొక్కలు రైతుల పొలాల్లో నాటడానికి తీస్తున్న గుంతలను పరిశీలిం చారు. రైతులు పండ్లతోటలు పెంపకానికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు నరేంద్ర, వెంగలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న ఎపిడి

## మొక్కలు నాటిన ఉపాధ్యాయులు

పుట్లూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల ంలోని కడవకల్లు ఉన్నత పాం శాల ఆవరణలో గురు వారంప్రధానో పాధ్యాయులు, ఉపా ధ్యాయులతో కలిసి పాఠశాల కమిటీ వైస్‌చైర్మన్ సూరి ఆధ్వర్యంలో మొక్కల ు నాటారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న దృశ్యం

## పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణపై సమావేశం

పుట్లూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శు లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హెల్త్ అసిస్టెంట్లతో పారిశుద్ధ్య కార్యక్రమాలపై గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ యోగా నందరెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని, అన్ని డ్రైనేజులు శుభ్రం చేయించడం, బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, నీరు ఎక్కువగా వున్న ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేయించడం, దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామీణ తాగునీటి సరఫరా ఇంజనీర్, ఇఒపిఆర్ ఆర్డీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రామలింగారెడ్డి, ఇఒఆర్‌డి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ యోగా నందరెడ్డి

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం


ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

పుట్లూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహిం చారు. ప్రధానోపా ధ్యాయురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, తాడిపత్రి లయన్స్‌క్లబ్ సభ్యులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ సభ్యులు జెడ్‌పి ఉన్నత పాఠశాలకు ఫర్నీచర్, విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను అందచేశారు. అనంత రం ఉపాధ్యాయులను శాలవాలు, పూలమాలలతో సన్మానించారు. విద్యా ర్థులు, ఉపాధ్యాయులు కలిసి క్రికెట్, త్రోబాల్ లాంటి పోటీలు చేపట్టగా విద్యార్థులు ఉత్సాహంగా ఉపాధ్యా యులను ఉత్తేజపరుస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు రమేష్‌నాథ్‌రెడ్డి, జ్యోతి, నాగేశ్వర్‌రెడ్డి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

యల్లనూరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల ప్రతి ఇక్కరూ అవగాహన కలిగి వుండాలని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ లక్ష్మినారాయణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్యఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని గొడ్డుమర్రిలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి ఎలా వస్తుంది. ఎలా రాదు, ఒకవేళ హెచ్ఐవి పాజిటీవ్ అయితే ఏఆర్‌టి మందులు తీసుకుని వైరస్ నుండి పూర్తిగా కోలుకుని ప్రాణాల మీదకు రాకుండా కాపాడుకోవచ్చన్నారు. యువత హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి వుండాలన్నారు. యువత చెడు సావాసాలకు దూరంగా వుండి మంచి మార్గంలో నడిచే విధంగా వుండాలని అవగాహన కల్పించారు. హెచ్ఐవి సోకిన వారి పట్ల ప్రేమతో కలిసి మెలిసి వుండాలని వారిని వివక్షతకు గురిచేయరాదన్నారు. అలాగే టిబి గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎడబ్ల్యుడబ్ల్యు టీచర్ వెంకటలక్ష్మినారాయణమ్మ, ఆశావర్కర్ భార్గవి, సిబ్బంది, ఎడబ్ల్యుడబ్ల్యు హెల్పర్ అలివేలమ్మ, తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ఉద్యానవనశాఖ అధికారి ఆకస్మిక సందర్శన

యాడికి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని కోనఉప్పలపాడు గ్రామంలో గురువారం ఉద్యానవన శాఖ అధికారి ఉమాదేవి ఆకస్మికంగా పర్యటించారు. సర్పంచు మారికె రామలక్ష్మమ్మతో పాటు మొదట పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. రైతులకు పంట నమోదు ఆవశ్యకత గురించి వివరించారు. ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ప్రభుత్వం నుండి వచ్చే విధంగా పథకాలకు పంట నమోదు ప్రామాణికమని పేర్కొన్నారు. అనంతరం రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు మారికె రామలక్ష్మమ్మ, రామాంజినేయులు, రైతులు పాల్గొన్నారు.


పంట నమోదును చేస్తున్న దృశ్యం

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురుపూజోత్సవం

తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

తాడిపత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థినీ, విద్యార్థులు గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా వ్యాయా మ అధ్యాపకురాలు ఏఆర్ జయలక్ష్మి వ్యవహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ టీచర్స్‌డే అంటేనే గుర్తుకు వచ్చేది డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు. ఆయన గొప్ప తత్వవేత్తని రాజనీతిజ్ఞుడు, అన్నింటిని మించి ఆదర్శవంతమైన ఉపాధ్యాయుడన్నారు. విద్యార్థులు అంటే అంతులేని ప్రేమ, విద్యార్థులకు ఆయన అంటే ఎనలేని గౌరవమన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యాపకునిగా తన వృత్తిని ప్రారంభించి తన ప్రతిభతో బోధనాచాతుర్యంతో విద్యార్థులను ఆకట్టుకునేవారన్నారు. ఉపాధ్యాయ వృత్తికే ఆయన వన్నెతెచ్చారన్నారు. తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు వుంటుందని చాటి చెప్పారన్నారు. ఆయన విద్యావేత్తగా మాత్రమే కాకుండా భారతదేశానికి రాజకీయ నాయకునిగా కూడా అనేక సేవలు అందించారన్నారు. అనంతరం వ్యాయమా అధ్యాపకురాలు ఏఆర్ జయలక్ష్మి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలకు అనుగుణంగా ఆయనను దేశ అత్యుత్తమ గౌరవప్రదమైన భారతరత్న పురస్కారం వరించిందన్నారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ 5వతేదీన ఆయన జయంతి ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని ఆమె తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


గురుపూజోత్సవ విశిష్టతను తెలియచేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి

04ATP05_04ATP05.qxd 05-09-2024 PM 11:16 Page 1



# విద్యార్థి దశ నుంచే దేశభక్తి భావం పెంపొందించుకోవాలి

## - అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విద్యార్థులకు సూచన
## - నగరంలోని ట్రెల్లీస్ పాఠశాలలో విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం - మహా న్యూస్ ఆధ్వర్యంలో కార్యక్రమం

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

విద్యార్థి దశ నుంచే దేశ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహాన్యూస్ నిర్వహించిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నగరంలోని బళ్లారి రోడ్డులోగల ట్రెల్లీస్ పాఠశా లలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన మహా న్యూస్‌ను, యాజమాన్య ఎండి వంశీని ఆయన అభినందించారు. ఈ కార్యక్ర మంలో ట్రిల్లిస్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, జిల్లా మహా న్యూస్ ప్రతినిధి రామాంజినేయులు, వీడియో జర్నలిస్టు జయరాం, టిడిపి నాయకులు గంగారామ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# గొప్ప మార్గ దర్శకులు.. ఉపాధ్యాయులు

## - స్పేస్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

కదిరి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ఈ ప్రపంచంలో స్వార్థం లేకుండా సేవ చేసే మానవులే ఉపాధ్యాయులని వారే భావిభారత పౌరులని, ఉత్తములుగా తీర్చి దిద్ది భవిష్యత్తు తరాలకు గొప్ప మార్గ దర్శకులుగా నిలుస్తున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం కదిరి రూరల్ మండల ంలోని కుమ్మరవాండ్లపల్లిలోని స్పేస్ జూని యర్, డిగ్రీ కళాశాలలో గురు పూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహి ంచారు. కార్యక్రమానికి మానసధార చైర్మన్ డా.ఎంఎస్ ప్రశాంత్ సభాధ్యక్షు లుగా వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్‌రెడ్డి, కడపల పద్మిని, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారధిలు హాజరయ్యారు. సభ ప్రారంభం కాగానే జ్యోతి ప్రజ్వలన చేసి సర్వే పల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లి జీవితాన్ని ఇస్తుందని, గురువులు ఆ జీవితాన్ని సజావు గా గపడానికి అవసరమైన వివేచన శక్తి, జ్ఞానాన్ని అందిస్తారన్నారు. గురు పూజోత్సవం అంటే మనకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేసే మహోన్నత సందర్భం అన్నారు. హరీష్ పాఠశాల స్థాపించి 53 సంవత్సరాలుగా దిగ్విజ యంగా నిర్వహిస్తు న్నారన్నారు. ఒక వ్యక్తి, ఒక సంస్థ పట్టు సంకల్పమే ఎంతో ఉన్నత స్థాయికి తీసుకుపోతు ఒదనడంలో హరీష్ పాఠశాల నిర్వహ కులు నిదర్శనమన్నారు. 53 సంవత్సరాలుగా ఎలాంటి వివాదాలకు తావు లేకుండా అందరి సమన్వయంతో తక్కువ ఫీజులతో కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తున్న హరీష్, స్పేస్ కళాశాలలు పట్టణంలో ఉండటం గర్వకారణం అన్నారు. విద్య అనేది వ్యాపారానికి తావు లేకుండా విద్య అనేది దశ దిశ నిర్ణయిస్తుం దన్నారు. విద్యార్థి జీవితమంతా ఉపాధ్యాయునిపైనే ఆధార పడుతుందన్నారు. ప్రస్తుత కొన్ని పాఠశాలలో మత్తు పదార్థాలకు బాని సలుగా అవుతున్నారని, ఇలాంటి వాటిపై ఉపా ధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకో వాలన్నారు. విద్యా ర్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి ఉపా ధ్యాయుడు బాధ్యతలను గుర్తెరిగి మీ బిడ్డల్ని ఉత్తమ పౌరు లుగా తీర్చి దిద్దే బాధ్యత మీదే అన్నారు. ఒక విద్యార్థి అభివృద్ధి చెందడానికి ఉపాధ్యా యులు ఒక చక్కని పునాది వేస్తాడన్నారు. తన విద్యార్థి పురోగతి చూసి నిస్వార్థంగా పొంగిపోయి అర్ప సంతోషి ఉపాధ్యాయుడు మాత్రమే అన్నారు. అనంతరం పద్మ, వై.శ్రీనివాస్ స్మారక శ్రేష్టద పురస్కారం, డా.వై.నాగేంద్ర స్మారక శ్రేష్ట విద్యార్థి పురస్కారం, సరిత ప్రశాంత్ స్మారక శ్రేష్టత పురస్కారం అవార్డులను ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు ఆవిష్కరి ంచారు. ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యా యులకు, ప్రైవేట్ ఉపాధ్యా యులకు హరీష్ పాఠశాల, స్పేస్ డిగ్రీ కళాశాల కరస్పాం డెంట్ ఎంఎస్. కిరణ్, ప్రశాంత్ ఆధ్వర్యంలో దుశ్శాలు వాలతో, పూలమా లలతో మెమెంటోను అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



ఉత్తమ ఉపాధ్యాయుని సన్మానిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

# హెచ్ఎల్‌సికి నీటిని విడుదల చేయండి

## - తాగు, సాగునీటి సమస్యను పరిష్కరించండి - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

హెచ్ఎల్‌సికి నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ గురువారం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో మాటా ్లడుతూ.. సాధ్య మైనంత త్వరలో హెచ్ఎల్‌సి కెనాల్‌కు నీటిని విడుదల చేయడానికి చర్యలు తీసుకో వాలని, నీటి విడుదల వల్ల తాగు, సాగునీటి సమస్య పరిష్కారం అవుతుం దన్నారు. నియోజ కవర్గ వ్యాప్తంగా హెచ్ఎల్‌సి నీటి విడుదల వల్ల చెరువుల ను నింపే అవకాశం ఉంటుందని తద్వారా గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడవచ్చని అంతేకాకుండా నియోజకవర్గంలో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కలెక్ట ర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్ర మంలో ద్విస భ్య కమిటీ సభ్యులు ఆలం నరస నాయుడు, ముంటి మడుగు కేశవరెడ్డి, టిడి పి సీనియర్ నాయకులు వెంకట నరసానాయుడు, ఆకుల ఆంజినేయులు, పసుపుల హనుమంతరెడ్డి, బిసి బాబు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



నీటి సమస్యపై జిల్లా కలెక్టర్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# ఘనంగా గురు పూజోత్సవ వేడుకలు

మడకశిర టౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్క రించుకుని గురువారం పట్టణంలోని ఉపాధ్యాయ భవ నంలో ఎంఈఓ భాస్కర్ ఆధ్వర్య ంలో ఉపాధ్యాయ దినో త్సవం ఘనంగా నిర్వహిం చారు.

గురుపూజోత్సవం కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు హాజరాయ్యారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధా కృష్ణ చిత్రపటానికి ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి, ఉపాధ్యాయులు పూల మాలలు వేసి పూజించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. గురు బ్రహ్మ గురువిష్ణు గు రుదేవో మహేశ్వరహా: గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మయశ్రీ గురవే నమ: అం టూ ఈ ప్రపంచంలో గురువే సమస్తం. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భా స్కర్, మున్సిపల్ కమిషనర్ రం గస్వామి, పట్టణ అధ్యక్షులు మనోహర్, జిల్లా మైనార్టీ అద్యక్షుడు భక్తర్, మం డల అధ్యక్షుడు లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

# సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

## - జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జేఎన్‌టియుఏ ఆర్యబట్ట ఆడిటోరియంలో డా.సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటానికి ఇన్‌చార్జ్ విసి సుదర్శన్‌రావు, విసి ఓఎస్‌డి దేవన్న, రిజిస్ట్రార్ కృష్ణయ్యలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇన్‌చార్జ్ విసి సుదర్శన్‌రావు మా ట్లాడుతూ.. విద్యార్థులను బాధ్యత యుతమైన పౌరులుగా తీర్చి దిద్దడంలో అధ్యాపకులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.

సమ సమాజ నిర్మాణానికి అధ్యాపకులు మూల స్తంభాలని కొనియాడారు. రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి జీవితంలో ఉపాధ్యాయుని పాత్ర కచ్చితంగా ఉంటుందన్నారు. ప్రతి వ్యక్తి జీవితాన్ని తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యా యులు ప్రభావితం చేస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భ ంగా ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైన అవార్డు గ్రహీతలను ఘన ంగా సత్కరించారు. కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి తోపాటు యూనివర్సిటీ డైరె క్టర్లు, హెచ్ఓడిలు, అధ్యాపకులు, బోధనే తర సిబ్బంది పాల్గొన్నారు.



అధ్యాపకులను సన్మానిస్తున్న జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

# సామాజిక శ్రేయస్సే పరమావధి..!

యాడికి(తాడిపత్రి), సెప్టెంబరు 5, ప్రభాతవార్తః సామాజిక శ్రేయస్సే పరమావధిగా విధులు నిర్వహించి గురువులకు ఆదర్శంగా నిలిచిన సర్వేపల్లి రాధాకృష్ణన్ చిరస్మరణీయుడని పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆచార్యుని నుంచి అత్యున్నత రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి ఉపాధ్యాయులకే గాక ప్రతి విద్యార్థికి మార్గదర్శనని వారు కొనియాడారు. సమాజ నిర్మా తలైన ఉపాధ్యాయులను సత్కరించుకోవడం గర్వంగా భావిం చాలని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జూటూరు అబ్దుల్ రజాక్, నారాయణస్వామి తదితరులు తెలిపారు. స్థానిక నం.3 పాఠశాలలోని ఉపాధ్యాయులు సుశీలా భాయి, నబిరసూల్, జయరామిరెడ్డి భారతి, వెంకటకృష్ణ తదితరులను వారు సత్కరించారు. స్థానిక ఎమ్మార్సీలోని సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూల మాల వేసిన పలువురు ఉపాధ్యాయులు ఆయన దేశానికి చేసిన సేవలు, అధ్యాపక వృత్తికి వన్నెతెచ్చిన విధానాన్ని స్మరిం చుకున్నారు. భారతరత్న సర్వేపల్లికి నివాళులు అర్పించిన వారిలో ఏపీటీ ఫ్ నాయకులు శ్రీనివాసయాదవ్, జయప్రసా దరావు, నబిరసూల్, ఆంజనేయులు, చంద్రశే ఖర్, రామాంజినేయులు, నారాయణరెడ్డి, రాజారెడ్డి తదితరులు ఉన్నారు.



సమాజ నిర్మాతలకు సత్కారం



ఆదర్శ గురువుకు గురువుల నివాళి

# కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయులు కె.శ్రీనివాసులు, శ్రీలక్ష్మీ

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురువారం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన కె.శ్రీనివాసులు, శ్రీలక్ష్మీలు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో గర్వించతగిన కాపు ఉపాధ్యాయ అసోసియేషన్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపా రు. ఉపాధ్యాయ వృత్తిలో వన్నెతెచ్చిన తమ పని విధానాన్ని జిల్లా అధికారులు పరిశీలించి ప్రభుత్వానికి ప్రతిపాదిం చడంతో ఈ అవార్డు మాకు రావడం సంతోషించే విషయమని అవార్డు గ్రహీతలు కె.శ్రీనివాసులు, శ్రీలక్ష్మీలు ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఎంపి అంబికా లక్ష్మినారాయణ, ఎంఎల్‌సి మంగమ్మ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, కాలవ శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి అవార్డులు మరెన్నో తీసుకునే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలని కాపు ఉపాధ్యాయుల అసోసియేషన్ నాయకులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.





ఉత్తమ ఉపాధ్యాయులు కె.శ్రీనివాసులు, శ్రీలక్ష్మీలకు అవార్డులను అందచేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

# ప్రైవేటు మందులు - ప్రభుత్వ చికిత్సలు

## నిర్లక్ష్యపు చికిత్సలతో నీరుగారుతున్న ప్రభుత్వ చికిత్సలు - డిఎంహెచ్‌ఓకు ఫిర్యాదు చేస్తాం...బాధితులు - ప్రభుత్వ ఆసుపత్రి అంటే ఇంత నిర్లక్ష్యమా...? - ఇదీ ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు తీరు



డాక్టర్ లేక కాళీ కుర్చీతో దర్శనమిస్తున్న కుర్చీ



ఆసుపత్రి సిబ్బందితో వాగ్వా దానికి దిగిన పేషెంట్ బంధువులు



గుమ్మఘట్ట ఆసుపత్రి



ఓపి విభాగంలో కింద కూర్చుని డాక్టర్ కోసం ఎదురు చూస్తున్న వృద్ధురాలు

గుమ్మఘట్ట,
సెప్టెంబర్ 05 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్టీఆర్ ఉచిత వైద్య సేవలు అందించే దిశగా అడుగులు వేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ప్రభుత్వ వవైద్య సేవలను ఎంతో ఘనంగా అందిస్తుంది. వర్ష ప్రభావ ంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరదలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం ప్రజలకు మేలు క్షేమం కోసం విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలోల్ల విస్తృతంగా పర్యటించి బాధితులను పరామర్శించారు. ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చుకోవాలని వరదలు సైతం లెక్క చేయకుండా ముఖ్యమంత్రి కూడా పని చేస్తున్నారు. అయితే గుమ్మఘట్ట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాత్రం వైద్యధికారులు ప్రభుత్వానికి నీరుగార్చే విధంగా పని చేస్తున్నారు. వివరాలు గుమ్మఘట్ట మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 12గంటల వరకు ఏ ఒక్క డాక్టర్ కూడా లేకపోలేదు.

**సారొస్తారొస్తారు :**

ఉదయం 9గంటలు నుంచి డాక్టర్ కోసం ఎదురు చూస్తున్న ఎవరు కూడా పట్టించుకోవడం లేదని రోగి బంధువులు తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క రోజు డాక్టర్లు డ్యూటి సక్రమంగా వచ్చినారనే మాటే లేదు. డాక్టర్ సక్రమంగా రాకుంటే కింది స్థాయి వారు ఎలా డ్యూటీ సక్రమంగా చేస్తారంటూ.... మేము పశువులమా?, మనుషులమా? ఎందుకు మా మీద ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారంటూ పేషెంట్‌లు కూర్చోవడానికి కుర్చీలు లేకుండా కింద కూర్చుని ఉదయం నుంచి డాక్టర్ కోసం ఎదురు చూస్తున్నాం డాక్టర్లు వచ్చే వరకు ఇలా వేయిట్ చేస్తే పేషెంట్ మరణిసేనత ఎవరు బాధ్యులు అంటూ మండిపడ్డారు. కల్పన(30)అనే పేషెంట్ రాయదుర్గం వైద్యులు డాక్టర్ మాధవి రాసిన మందులు బయట క్లినిక్‌లో కొనుక్కుని గుమ్మఘట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వచ్చి డాక్టర్ మాధవి రాసిన మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నా కానీ పేషెంట్ వారు బయట మందులు కొనుక్కుని వచ్చిన వాటిని వేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉన్నా కూడా ఎందుకు బయట నుంచి తెప్పించారు. ఎందుకు ప్రభుత్వం ద్వారా అందించే సేవలు ప్రజల్లోకి తీసుకెళ్ళడం లేదు అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉంటే ఉదయం 9గంటలు నుంచి డాక్టర్ కోసం ఎదురు చూస్తున్నారు. 12గంటలకు డాక్టర్ బాలాజీ నాయక్ వచ్చి వారు తెచ్చిన మందులతో చికిత్స ప్రారంభించారు.

**నిర్లక్ష్యపు చికిత్స తో నీరు గారుస్తున్న ప్రభుత్వ వైద్య సేవలు....**

కనీసం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్‌లు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేకుండా కింద కూర్చోవాల్సి వస్తుంది. లేదా నిలబడాలి ప్రజలకు కావలసిన ఉచిత వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తోంది. డాక్టర్లు అది మరచి పోయి వైద్య సేవలకు నీరు గారుస్తున్నారు. గ్లూకోజ్ బాటిల్ పెట్టిన వెంటనే ఎవరి పనిలో వారున్నారు. ఐపి సెట్ సరిగా పనిచేయలేకపోవడంతో గ్లూకోజ్ సగానికి పైగా లీక్ అయ్యింది. లీక్ అవుతుందనే విషయం పేషెంట్ వాళ్ళ అటెండర్ ఎన్నిసార్లు చెప్పినా పెడిచెవిన పెట్టక పేషెంట్‌ను గమనించకుండా ఎవరి పనిలో వారు మునిగి పోయారు. నిర్లక్ష్యం చేయడం వల్ల బంధువులు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారంటూ వైద్య సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఈ విషయం పై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్‌ను వివరణ కోరగా బాటిల్ వేసిన డాక్టర్‌తో మాట్లాడుకోమని తెలిపారు.

# జిల్లా స్థాయి గురు పూజోత్సవం విజయవంతం

## - డిఈఓను అభినందించిన జిల్లా కలెక్టర్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని డ్రామా హాల్‌లో గురువారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురు పూజోత్సవం-2024, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారము కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భారతరత్న, భారత ద్వితీయ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, జడ ఇప చైర్మన్ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొదట జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గురు పూజోత్సవము సందర్భంగా గురువుల ందరికీ శుభాకాం క్షలు తెలియజేశారు. గురువులకు సంబంధించి గురుబ్రహ్మ, గురు విష్ణు, గురుదేవో మహేశ్వర: గురు సాక్షాత్ పరబ్రహ్మ, తస్మశ్రీ గురవే నమ: అంటూ గురువు గురించి కీర్తింపబడ్డారని, వైద్యుల కంటే గురువులు ఎక్కువనే శాస్త్రంలో కూడా రాశారన్నారు. అన్ని జశాఖల్లోనూ, అడ్మినిస్టేషన్, అన్ని చోట్ల గురువులు ఉంటారని, గురువు లేకపోతే ప్రపంచమే లేదన్నారు. ఉపాధ్యాయులంతా ఎంతో చిత్తశుద్ధితో పని చేయాలని, విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధన చేయాలని, వారికి గైడ్, ఫిలాసఫర్ లా ఉపాధ్యాయులు మార్గనిర్దేశకత్వం చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురు పూజోత్సవము కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, భారతరత్న, భారత ద్వితీయ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా మనం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా విశేష ప్రతిభ ఉన్న, సేవ చేసిన గురువులకు, ఎంఈఓలకు సన్మానం చేయడం జరిగిందన్నారు. ఎంపి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో ఎంత మార్పు వచ్చిన సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా అదంతా ఉపాధ్యాయులు నేర్పిన పాటాల వలనే అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు లేనిదే ఈ సమాజం లేదన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా మనం ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని ఆరోజు సర్వే పల్లి సూచించిన మార్గంలో నేటికీ మనం నడుస్తున్నామని అన్నారు. విద్యార్థులు గురువులను దైవంతో సమానంగా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. విశాఖలో నారా లోకేష్ పాల్గొన్న కార్యక్రమంలో పాఠశాల బయట ఆయన పాదరక్షలు విడిచి వెళ్లడం అలాగే ఉపాధ్యాయులు కూర్చున్న తర్వాతనే ఆయన కూర్చోవడం అందర్నీ ఎంతో ఆలోచింపజేసిందన్నారు. గురువుల స్థానాన్ని మరో మెట్టు ఎక్కించిందని అభిప్రాయ పడ్డారు. గతంలో ఉన్న ప్రజా వ్యతిరేక పాలన పోవడానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంలో కీలక పాత్ర పోషించింది ఉపాధ్యాయులేనని అన్నారు. వారికి ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**.డిఈఓను అభినందించిన కలెక్టర్ :** జిల్లా స్థాయి గురుపూజోత్సవ వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు బాగా చేశారని, కార్యక్రమం కూడా విజయవంతం చేసినందుకు డిఈఓ బి.వరలక్ష్మిను జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ అభినందించారు.

**అందరికీ కృతజ్ఞతలు : డిఈఓ బి.వరలక్ష్మి :** జిల్లా శిద్యాశాఖ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి గురు పూజోత్సవం వేడుకలకు వచ్చి విజయవంతం చేసిన జిల్లా కలెక్టర్‌కు, ప్రజా ప్రతినిధులకు, ఇతర శాఖల జిల్లా అధికారులకు జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉద్యోగులు, డివైఈఓలు, ఎంఈఓలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులకు, ఉపాధ్యాయులు, పాత్రికేయులకు, పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.





ఉత్తమ ఎంఈఓ వెంకట స్వామి, ఉత్తమ టీచర్ సత్యప్రకాష్‌లను సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు

# ముఖ్యమంత్రి సహాయ నిధికి నెల వేతనం విరాళంగా ఇచ్చిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



విరాళాన్ని అందజేస్తున్న దృశ్యం

శింగనమల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

విజయవాడ నగర వరద బాధితుల సహాయార్థం గురువారం జిల్లా కేంద్రం లోని క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తన నెల వేతనా న్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించారు. అలాఏగ నియోజ కవర్గ పరిధిలోని ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ము ంటి మడుగు కేశవరెడ ్డి, జిసి బాబు, పసుపుల హనుమంతరెడ్డి, ఆకుల ఆంజి నేయులు, ఆలం వెంకట నరసనాయుడు, ఆలం రమణ, కూటమి నాయ కులు, కార్యకర్తలు కూడా వరద బాధితులకు విరాళాలను అందజేశారు.

# ఈ నెల 10 నుంచి పొలం పిలుస్తోంది కార్యక్రమం

## - పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా వ్యవసాయం, అనుబంధ రంగాలతో అమలు చేసిన పొలం పిలుస్తోంది కార్యక్రమం ఈ నెల 10వ తేది నుంచి నిర్వహిస్తున్నట్లు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో వ్యవసాయ శాఖ ఏడిఏ సత్యనారాయణ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు విస్తరణ కార్యక్రమ పోస్టర్లను ఎమ్మెల్యేచే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రతి మంగళ, బుధవారాల్లో ఖరీఫ్, రబి 2024సాయ, అనుబంధ శాఖల సమన్వయంతో నిర్వహజ స్తారన్నారు. ప్రభుత్వం రైతుల కోసం 80 శాతం సబ్సిడితో ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందని ప్రత్యామ్నాయ విత్తనాలు ఉలవలు, ఈ నెల 10వ తేది నుంచి రైతు సేవా కేంద్రాల్లో పంపిణీ చేయ డం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు షాదాబ్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మి ప్రియలు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట